దళితులు చదువును ఆయుధంగా చేసుకోవాలి

- **మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ**

పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జూలై 31 : మనుషులంతా ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉంటే సమాజంలో ఎవరి వల్ల ఎలాంటి వివక్ష ఉండదని మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని 16వ వార్డులో కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నిమ్న జాతుల్లో పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న అంబేద్కర్ జాతికి గొప్ప సందేశాన్ని అందించి రాజ్యాంగాన్ని రచించడన్నారు. దళితులు చదువును ఆయుధంగా చేసుకొని చైతన్యవంతులై అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ ఇందిర, మానస, మెప్మా సీఈఓ ఉమా, వార్డు ఇన్చార్జి వెంకటేశ్వర్లు, వార్డు నాయకులు హనుమంతు, రవీందర్, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాల గురించి తెలుసుకోవాలి

మునగాల : చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎంపీడీఓ రమేశ్దీన్ దయాళ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నారాయణగూడెంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ఐ అజయ్ కుమార్, సెక్రటరీ రజిత, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిబండలో సివిల్ రైట్స్ డే

కోదాడ రూరల్ : మండల పరిధి గుడిబండ ఎస్సీ కాలనీలో బుధవారం పోలీసులు, రెవెన్యూ అధికారుల అధ్వర్యంలో సివిల్ రైట్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రాథమిక హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని, వాటికి భగం కలిగించితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎంఆర్ఐ రాజేశ్, రూరల్ ఏఎస్ఐ ఇస్మాయిల్, కార్యదర్శి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, జూలై 31 : సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తగిన ఆధార పత్రాలతో సంబంధిత అధికారి ద్వారా రెండు సెట్లు అందించాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులకు 15, ఉపాధ్యాయులకు 10 సంవత్సరాల బోధనానుభవం ఉన్న వారు అర్హులని తెలిపారు. దరఖాస్తులను ఆగస్టు 4 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని, దరఖాస్తుతోపాటు ఎలాంటి కోర్టు కేసులు లేవని ధ్రువీకరణ పత్రం జతచేయాలని పేర్కొన్నారు.

గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటం

- **గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్**

మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్

మఠంపల్లి, జూలై 31 : కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం గిరిజనులు ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా మహాసభలు ఎం.బాలునాయక్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లో భాగంగా గిరిజనులకు 15రకాల వాగ్దానాలను ఇచ్చిందని, ఇప్పటి వరకు ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. మఠంపల్లి మండలంలో గిరిజనులకు ఇచ్చిన అటవీ, రెవెన్యూ భూములను సిమెంట్ కంపెనీల యజమానులు బలవంతంగా ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. గిరిజన సంఘం నాయకులు భూక్య పాండునాయక్, వెంకటేశ్వర్లు, బాణోతు రాజు, బాణోతు వినోద్, సుమన్, వెంకటరెడ్డి, సైదులు,శీలం శ్రీను, హుస్సేన్, జగన్మోహన్రెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన హక్కులను నెరవేర్చాలి

- **ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య**

సన్మానం పొందిన విశ్రాంత ఉద్యోగులు

కోదాడ టౌన్, జూలై 31 :విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో బుధవారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస్రావు అధ్యక్షతన జూలై నెలలో జరుపుకొనే విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఐదు డీఏలు ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, విశ్రాంత డీఈఓ హనుమారెడ్డి, అమృత రెడ్డి, మల్లెంపల్లి వెంకటేశ్వర్రావు, పొట్ట జగన్మోహన్రావు, విద్యాసాగర్, రఘు, వరప్రసాద్, భ్రమరాంబ, శోభ పాల్గొన్నారు.

నేటి ప్రజా సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల, జూలై 31 : పీఓడబ్ల్యూ, పీవైఎల్, పీడీఎస్యూ, ఐఎఫ్టీయూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే ప్రజా సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. ఆయా సంఘాల ప్రతినిధులు బుధవారం స్థానికంగా సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. మద్యం, మత్తు పదార్థాల బారిన పడి యువత, ప్రజలు తమ జీవితాలను కోల్పోతున్నారని, ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని తెలిపారు. సమావేశంలో పీఓడబ్ల్యూ నియోజకవర్గ అధ్యక్షురాలు చెన్నబోయిన లక్ష్మి, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పీడీఎస్వీ నాయకులు రెడ్డిపల్లి వినయ్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

పాలకవీడు, జూలై31 : మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన అవిర బోయిన జానకి(45) కనబడడం లేదని ఆమె భర్త నాగయ్య గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. మహిళ ఆచూకి తెలిస్తే 8712686055 నంబర్కు తెలియచేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్పోర్ట్ పోయినది

పోల శ్రీనివాసులు, S/o. పోల చంద్రయ్య, ఇ.నెం. 4-40, చేపూర్ గ్రామం, గుర్రంపోడు మం॥, నల్లగొండ జిల్లా నివాసికి చెందిన ఒరిజినల్ పాస్పోర్ట్ (No: T4750893) చేపూర్ నుండి గుర్రంపోడు బైక్ పైన ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.
9441581975

SSC మెమో పోయినది

★బొక్క పరిత D/o బొక్క సాగర్రెడ్డి లేట్, ఇ.నెం. 1-1-500, నెహ్రూనగర్, సూర్యపేట అను పేరుగల SSC మెమో సూర్యపేట నుండి MRO ఆఫీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికినవారు సంప్ర: సెల్: 8096374155
NLG-000

CHANGE OF NAME

★I, MANDADHI VENKATA NAGESHWAR RAO, S/o. MANDADHI RAMA RAO, R/o. H.No. 1-4-249/102/1/B/19/1/A, Balaji Nagar, Suryapet, Suryapet Dist., TG-508 213. Changed My Name as MANDADHI NAGESHWAR RAO, S/o. MANDADHI RAMA RAO.
TT-000000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లభిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్కు 200/- ప్రతి అదనపు లైన్కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ చదువరుల కార్యాలయం, (పాత బస్టాండ్ పక్కన, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777030 | భువనగిరి : 9182777038
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | తుంగతుర్తి : 9182777034

బడ్జెట్లో రైతాంగాన్ని విస్మరించిన కేంద్రం

- **పలుచోట్ల కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం**

కోదాడలో కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

నూతనకల్, జూలై 31 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రైతాంగాన్ని విస్మరించడంపై ఏఐకేఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బుధవారం కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నదన్నారు. వీర మల్లు, సాయిలు, రాజేశ్, అవిలయ్య, పుల్లయ్య, చంద్రమౌళి, రమేశ్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : బడ్జెట్లో రైతాంగానికి నిధుల కేటాయింపులు లేకపోవడంతో బుధవారం కోదాడ పట్టణ రంగాథియేర్ చౌరస్తాలో వామపక్షాల అధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం చేశారు. దొడ్డ వెంకటయ్య, మేదరమెట్ట వెంకటేశ్వర్రావు, వక్కంతుల నరసింహారావు, మేకల శ్రీనివాస్రావు, ఎం.ముత్యాలు పాల్గొన్నారు.

దేశాన్ని అప్పుల కుప్పగా మార్చారు : సీపీఐ

హుజూర్నగర్ : దేశాన్ని బీజేపీ పాలకులు అప్పులకుప్పగా మార్చారని సీపీఐ జిల్లా కార్యదర్శి జెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం స్థానిక రహదారిపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేశ్, మల్లేశ్వరి, సుందరి పద్మ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి తగిన నిధులివ్వాలి

బొడ్రాయిబజార్ : కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధుల కేటాయింపు జరుగలేదని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యకాస జాతీయ కౌన్సిల్ సభ్యుడు ముల్కలపల్లి రాములు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి మాట్లాడారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకుడు కోటయ్య, ప్రజా సంఘాల నాయకులు కునుకుంట్ల సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

తిమ్మాపురంలో ఆయిల్ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్రెడ్డి

ఆయిల్ పామ్‌ను విస్తృతంగా సాగు చేయాలి

- **డీఏఓ శ్రీధర్ రెడ్డి**

అర్వపల్లి, జూలై 31 : ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా అభివృద్ధిలోకి రావచ్చని జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో నెమరుగొమ్ముల శిల్ప, రవీందర్రావు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందన్నారు. జిల్లా ఉద్యాన వన అధికారి నాగయ్య మాట్లాడుతూ ఆయిల్పామ్ సాగు చేసే రైతులు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులు, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఎకరానికి రూ.4,200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు తెలిపారు. గరిష్ఠంగా ఒక రైతుకు 12.50ఎకరాల వరకు డ్రిప్ రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారిణి స్రవంతి, మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి ముత్యాలు, ఏఈఓ సత్యం, పతంజలి ఆయిల్ పామ్ డీజీఎం బి.యాదగిరి, మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, పుల్యా, రైతులు రవీందర్రావు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పదవీ విరమణ

సీతారామశాస్త్రిని సన్మానిస్తున్న నిమ్మల శ్రీనివాస్గౌడ్ తదితరులు

సూర్యాపేటటౌన్, జూలై 31 : సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కేవీ సీతారామశాస్త్రి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా గ్రంథాలయ సమితి అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్గౌడ్ సీతారామశాస్త్రి దంపతులను సన్మానించారు. నూతన ఇన్చార్జి బాలమ్మ, లైబ్రేరియన్స్ శ్యాంసుందర్రెడ్డి, రంగారావు, లలిత, శ్రవణ్, సత్యనారాయణ, భాస్కర్, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

'పిల్లలమర్రి శివాలయాలకు ఒకే రిజిస్ట్రేషన్ చేయాలి'

సూర్యాపేట రూరల్, జూలై 31 : కాకతీయుల కాలం నాటి పిల్లలమర్రి చారిత్రక శివాలయాలకు ఒకే రిజిస్ట్రేషన్ చేయాలని కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో పదవీ విరమణ పొందిన ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్కు బుధవారం ఆయన గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. దేవాలయాల నిర్మాణం నాటి నుంచి నామేశ్వరాలయం, ఎరకేశ్వరాలయం, త్రికుటాలయాల్లో ఉత్సవాలు కలిపి నిర్వహిస్తున్నారని, వేర్వేరు రిజిస్ట్రేషన్లతో ఉత్సవాలకు ఇబ్బందులతో పాటు గ్రామంలో వర్గ విభేదాలు మొదలయ్యే అవకాశం ఉందని విన్నవించారు. మహదేవ నామేశ్వర స్వామి దేవాలయాలు పేరుతో ఒకటే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. గ్రామ సమావేశం ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం సేకరించాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. సాధిక్, శ్రీను, మహేశ్, నాగరాజు, సైదులు, రమేశ్, బుచ్చిరాములు, రోహిత్, నవీన్, సాయి, అర్చకులు సంతోష్శర్మ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి : ఏఎస్ఐ

కోదాడ రూరల్ : సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తున్న ఏఎస్ఐ చారి

కోదాడ రూరల్, జూలై31 : విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఏఎస్ఐ ఏపీ చారి అన్నారు. పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో పోలీసుల అధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 హెల్ప్ లైన్కి ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. హెచ్ఎం డి.మార్కండేయులు, ఉపాధ్యాయులు మీనాక్షి, బడుగుల సైదులు, ఖాజా, జానకిరామ్, పోలీసులు సిబ్బంది బి.నాగేశ్వర్రావు, వి. రాజశేఖర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మఠంపల్లి : సైబర్ నేరాల పట్ల యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు. మండలంలోని బక్కమంతులగూడెం కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు ఎకో ఫ్రెండ్లీ శానిటరీ న్యాప్కిన్స్, స్టడీ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ విజయకుమారి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, తేజస్విని పాల్గొన్నారు.

'అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి'

నడిగూడెం, జూలై 31: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని తెల్లబెల్లి కాంప్లెక్స్ చైర్మన్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. మండల పరిధిలోని తెల్లబెల్లి జడ్పీహెచ్ఎస్లో బుధవారం నిర్వహించిన ప్రాథమిక స్థాయి సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్పీలు వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, శ్రీనివాస్, సురేశ్, సీఆర్పీ నందిగామ రామారావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సూరమ్మ, ప్రవీణ, పుల్లయ్య, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

జాతీయ సాధన సర్వేకు శిక్షణ

అర్వపల్లి, జూలై 31 : నవంబర్ 2024లో 3వ తరగతి విద్యార్థులకు నిర్వహించే జాతీయ సాధన సర్వేకు సంబంధించి విద్యార్థులను ఏ విధంగా సంసిద్ధులను చేయాలనే దానిపై బుధవారం జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకున్న ఆర్పీలతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్న వెంకటరెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ కె.ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఇందిర, ఆర్పీలు సైదులు, సీహెచ్.నాగరాజు, పి.మల్లయ్య, ఎన్.వెంకన్న, సీఆర్పీలు వి.జానయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

సూర్యాపేట రూరల్, జూలై 31 : మండల పరిధిలోని టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న వర్దెల్లి పద్మలీల ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెను బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు దైద పాపయ్య, ఉపాధ్యాయులు మల్లేశ్, రామలింగారెడ్డి, రెడ్యానాయక్, ఉపేందర్, కిరణ్, కోటిరెడ్డి, అరుంధతి, జయమ్మ పాల్గొన్నారు.

నాగారం ఎస్ఐగా ఐలయ్య


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ ఐలయ్య

తిరుమలగిరి(నాగారం), జూలై 31 : నాగారం మండల ఎస్ఐగా ఐలయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వెంకట్రెడ్డి బదిలీపై వీఆర్కు వెళ్లగా ఆయన స్థానంలో ఐలయ్య నల్లగొండ సీసీఎస్ నుంచి బదిలీపై వచ్చారు.

నేరేడుచర్ల మండలంలో 1,021 మంది రైతులకే రుణమాఫీ

నేరేడుచర్ల, జూలై 31 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ రైతులందరికీ కావడం లేదు. సగం మందికి పైకా మాఫీ కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేరేడుచర్ల మండలంలో చిల్లేపల్లి, పెంచికల్దిన్నె, నేరేడుచర్ల సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో 2,007 మంది రైతులు వివిధ బ్యాంకుల్లో రుణాలు తీసుకోగా 1,021 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యింది. నేరేడుచర్ల పీఏసీఎస్ పరిధిలో రుణం తీసుకున్న రైతులు 658 మంది ఉండగా మొదటి విడతలో 262 మందికి, రెండో విడుతలో 78 మందికి మాఫీ అయ్యింది. చిల్లేపల్లి పీఏసీఎస్ పరిధిలో 919 మంది రుణం తీసుకోగా మొదటి విడుతలో 354 మందికి, రెండో విడుతలో 105 మందికి.. పెంచికల్దిన్నె పీఏసీఎస్ పరిధిలో 430 మంది రుణం తీసుకోగా మొదటి విడుతలో 191 మందికి, రెండో విడుతలో 31 మందికి రుణమాఫీ అయ్యింది. ఏ కారణంగా రుణమాఫీ కాలేదో తెలుసుకోవడం కోసం రైతులు వ్యవసాయ కార్యాలయానికి పరుగులు తీస్తున్నారు.

సీనియర్ న్యాయవాది పాండురంగారావు మృతి

సూర్యాపేట లీగల్, జూలై 31 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది సీహెచ్ పాండురంగారావు మంగళవారం రాత్రి హైదరాబాద్లో మరణించారు. ఆయన మృతికి సూర్యాపేట బార్ అసోసియేషన్ సంతాపం ప్రకటించింది. బార్ అసోసియేషన్ విశ్రాంతి భవనంలో బుధవారం పాండురంగారావుకు నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలుగాలని మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ సభ్యులుగా దాదాపు 30 సంవత్సరాలు పని చేశారని, హైదరాబాద్లో విధులు నిర్వహిస్తూ అప్పుడప్పుడు సూర్యాపేటకు వస్తూ కక్షిదారులకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి డి.మల్లయ్య, న్యాయవాదులు టి.వేణుగోపాల్రావు, వి.సత్యనారాయన పిళ్లై, ఎన్.అయోధ్య, జి.వెంకటేశ్వర్లు, పి.వాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- **సెర్ప్ ఏపీఎం కర్ణాకర్**

నూతనకల్, జూలై 31 : బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సెర్ప్ ఏపీఎం కర్ణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం మహిళా సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో మహిళా సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో సిబ్బంది నాగార్జునరెడ్డి, ముత్తయ్య, మల్లేశ్, సరస్వతి, భాగ్యలక్ష్మి, గీత పాల్గొన్నారు.

పిల్లల బరువును పోషణ్ ట్రాక్లో నమోదు చేయాలి

నూతనకల్, జూలై 31 : పిల్లల బరువును, ఎత్తు కొలతలను పోషణ్ ట్రాక్లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజులత సూచించారు. మండల కేంద్రం లో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లతో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని, సమయపాలన పా టి స్తూ సేవలు అందించాలని తెలిపారు. ఆ యా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గురునాథ స్వామి ఆలయంలో ఏకనామ భజనలు

మేళ్లచెర్వు, జూలై 31 : మండల కేంద్రంలోని గురునాథ స్వామి ఆలయంలో బుధవారం ఏకాదశి సందర్భంగా ఏకనామ భజనలు జరిగాయి. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని కోరుతూ పూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

సుదీర్ఘ కాలం సేవలు అందించడం అభినందనీయం

- **ఎస్పీ సన్ప్రీత్సింగ్**

హుస్సేన్ దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ

సూర్యాపేట టౌన్, జూలై 31 : హుజూర్నగర్ పీఎస్లో హెడ్ కానిస్టేబుల్గా పని చేస్తున్న హమీద్ హుస్సేన్ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ను కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సన్మానించారు. సుదీర్ఘ కాలం పోలీసు విభాగంలో సేవలు అందించడం అభినందనీయమని హెడ్కానిస్టేబుల్ను కొనియాడారు. కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచందర్గౌడ్, సభ్యులు అంజన్రెడ్డి, కృష్ణ, దాసు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

బొడ్రాయిబజార్, జూలై 31 : ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ నుంచి మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్, కాంట్రాక్టు ఉద్యోగులు హైదరాబాద్కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కంచుగట్ల నర్సింహ మాట్లాడుతూ మార్కెట్లో పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమణయ్య, గౌరవాధ్యక్షుడు వెంకన్న, కోశాధికారి నామా సైదులు, ఉపాధ్య